క్లుప్తంగా

పరీక్షలు చేయించుకోవాలి

చిల్లకూరు: గర్భిణులందరూ క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని చిల్లకూరు వైద్యులు బావనారాయణ తెలిపారు. ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ భాగంగా సోమవారం చిల్లకూరు పీహెచ్‌సీలో వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ గోపీకృష్ణ, పర్యవేక్షకులు రవి, మునిలక్ష్మి పాల్గొన్నారు.

వాటర్ కూలర్ వితరణ

సైదాపురం: వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్, దివంగత నేత కమలపూడి కృష్ణారెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారులు స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి సోమవారం వాటర్ కూలర్‌ను తహసీల్దార్ విజయలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆశ్వర్థనారాయణ, నేతలు సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూమి పరిశీలన


భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): బాలాయపల్లి మండలంలోని కడగుంటలో కోర్టు వివాదంలో ఉన్న భూమి తహసీల్దార్ శ్రీనివాసులు, సర్వేయర్ల బృందంతో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ సర్వే నంబర్ 171లో దారి విషయమై కోర్టులో వివాదం ఉందన్నారు. ఈ మేరకు భూమిని పరిశీలించి, పాత రికార్డుల ప్రకారం హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని సర్వేయర్ అధికారులను ఆదేశించారు.

పన్ను ముందస్తు చెల్లింపుల్లో 5 శాతం రాయితీ

వెంకటగిరి: మున్సిపాలిటీ పరిధిలోని 25 వ వార్డుల్లో ఇంటిపన్ను ముందస్తుగా చెల్లించే లబ్ధిదారులకు 5 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి 2024వ సంవత్సరం మార్చి 31వ తేదీ వరకు ఇంటిపన్ను చెల్లించే వారికీ రాయితీ వర్తిస్తుందని తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు


అర్జీ స్వీకరిస్తున్న ఆరి శంకరయ్య

వెంకటగిరి: ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోనున్నట్లు 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య పేర్కొన్నారు. ఆ వార్డు సచివాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించి, సమస్యలపై వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్లు తెలిపారు. వార్డులో తలెత్తిన సమస్యలను సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

వెంకటగిరి: పట్టణంలోని పాతకోటలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఎంఎంఎస్ఎంఏ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్యురాలు శశికళ సోమవారం వైద్యపరీక్షలు చేశారు. సుమారుగా 40 మంది గర్భిణులకు రక్త పరీక్షలు చేసి, ఆరోగ్యకరంగా ఉండాలని సూచించారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ ఫయాజ్ అల్పాహారం పంపిణీ చేశారు.

సైదాపురంలో..

సైదాపురం: గర్భిణులకు ప్రతినెలలో ఒకరోజు ప్రత్యేక వైద్య పరీక్షలను చేస్తున్నట్లు మండల వైద్యాధికారి జనార్దన్‌రావు, డాక్టర్ శ్రావణి తెలిపారు. సైదాపురం పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్షిత యోజన కార్యక్రమంలో భాగంగా సోమవారం గర్భిణులకు పరీక్షలు చేశారు. సుమారు 50 మందికిపైగా గర్భిణులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

జేవీవీ సేవలు అభినందనీయం


పౌష్టికాహారం అందజేస్తున్న హరిప్రసాద్

గూడూరు: ప్రజల్లో దాగున్న మూఢ నమ్మకాలను పారదోలడమేకాకుండా, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక సేవలు అభినందనీయమని డాక్టర్ హరిప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన నిరుపేదలైన గర్భిణులకు జేవీవీ ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ హరిప్రసాద్ దాతృత్వంతో పౌష్టికాహారాన్ని అందజేశారు. ఐదేళ్లకుపైగా ఈ కార్యక్రమాన్ని నిరవధికంగా నిర్వహిస్తున్న జేవీవీ నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ సభ్యులు రామ్మోహన్ రావు, విజయ్‌బాబు, చెంచునారాయణ, శీను, జగదీష్, ప్రబాకర్ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి


నాయుడుపేటటౌన్: 'మా నమ్మకం నువ్వే జగన్'లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి


ఓజిలి: కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఖాదర్‌బాషా


గూడూరులో.. మగ్దూం


చిల్లకూరులో.. నాయకులు


రాపూరులో.. పాపకన్ను దయాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి


సిద్ధవరం ఎస్సీకాలనీలో.. మధుసూదన్‌రెడ్డి

నాయుడుపేటటౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి, ప్రజలంత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన మండలంలోని మందబయలు తదితర ప్రాంతాల్లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జువ్వలపాళెం సర్పంచ్ తొప్పాని రమణయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు వంశీకృష్ణ పాల్గొన్నారు.

నాయుడుపేట పట్టణంలో..

వైఎస్సార్ కాంగ్రెస్ సీపీ కామిరెడ్డి రాజారెడ్డి సారథ్యంలో అర్బన్ జేసీఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్, పార్టీ వాణిజ్య విభాగం పట్టణ అధ్యక్షుడు గాంధంశెట్టి మోహన్‌రావు, మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు, పాపాడి చంద్రారెడ్డి తదితరులు పట్టణంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు.

అభివృద్ధి, సంక్షేమమే సీఎం ధ్యేయం

ఓజిలి: రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు ముమ్మడి సుమ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ముమ్మడి సుబ్బారావుయాదవ్ అన్నారు. ఓజిలి గ్రామంలోని ఎస్ఎస్ఆర్ గిరిజన కాలనీలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ షేక్ ఖాదర్‌బాషా, సర్పంచ్ అద్దూరు గోవిందయ్య, ఎంపీటీసీ సభ్యుడు బండి నవీన్, జయరామయ్య యాదవ్, కాటూరు వెంకటేశ్వర్లుయాదవ్, అల్లిపూడి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

జనరంజక పాలన జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం

గూడూరు: రాష్ట్రంలో జనరంజక పాలన ఒక జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మగ్దూం మోహిద్దీన్ పేర్కొన్నారు. పట్టణంలోని 5వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షబ్బీర్, బాబు, యస్దానీ, కరీముల్లా, షాకీర్, సందానీబాషా తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకుందాం

చిల్లకూరు: సంక్షేమ పథకాల ప్రదాత సీఎం జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుందామని జెడ్పీటీసీ సభ్యులు మన్నం శీనయ్య పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన చిల్లకూరులో సోమవారం మా భవిష్యత్తు నువ్వే జగనన్న, మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ వెదనపర్తి మనోజ్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కొట్టు అశోక్, యనమల అనుదీప్, మల్లి శ్రీనవాసులు, కమృద్దీన్, ముప్పాళ్ల అనురాధ, సుమతి, శ్రీనివాసులు, నారయ్య, ప్రసాద్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

రాపూరు: పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని వైఎస్సార్ సీపీ నాయకులు పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి అన్నారు. రాపూరు మండలం బొజ్జనపల్లె పంచాయితీలో సోమవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పోలయ్య, రమేష్, బాబురావు, నరసింహులు పాల్గొన్నారు. సిద్ధవరం ఎస్సీ కాలనీలో వైఎస్సార్ సీపీ మండల మాజీ కన్వీనర్ కలపాటి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు. మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు.

సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష...

సైదాపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే శ్రీరామ రక్షగా నిలుస్తాయని సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు నలమారు రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గులించెర్ల, పాలూరురాజుపాళెం, మర్లపూడి సచివాలయాల పరిధిలో జేసీఎస్ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్‌యాదవ్ అధ్యక్షతన జగనన్నే మన భవిష్యత్తు, మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేత వరద బండి ప్రభాకర్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ చెమిర్తి శ్రీనివాసులురాజులు తదితరులు పాల్గొన్నారు.

అసైన్‌మెంట్ పట్టాలు మంజూరు


గ్రామసభలో పాల్గొన్న అధికారులు

పెళ్లకూరు: సుమారు 20 ఏళ్ల పాటు అనాధీన భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సాగుదారులకు అసైన్‌మెంట్ పట్టాలు మంజూరు చేస్తున్నట్లు తహసీల్దార్ ఎస్ రామయ్య పేర్కొన్నారు. సోమవారం శిరసనంబేడులో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామంలోని అనాధీన భూమిని అదే ప్రాంతానికి చెందిన కొందరు పేదలు చాలా కాలంగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. లబ్ధిదారుల అభ్యర్థన మేరకు గ్రామసభ నిర్వహించి, గ్రామస్తుల వివరణ నమోదు చేసుకున్నామని చెప్పారు. సాగుదారులకు త్వరలో అసైన్‌మెంట్ పట్టాలు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పెంచలయ్య, ఆర్ఐ సంతోషిని, పంచాయతీ కార్యదర్శి వసంత్‌కుమార్ పాల్గొన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం


సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

దొరవారిసత్రం: రాష్ట్రాభివృద్ధి నుంచి ప్రతి కుటుంబ అభివృద్ధి వరకు జగనన్నకే సాధ్యం అవుతుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం తల్లంపాడు గ్రామ సచివాలయ పరిధిలోని మొదుగుళపాలెం, బురదమడుగు, మావిళ్లపాడు, వీఎంఆర్ నగర్ గ్రామాల్లో జరిగిన గడపగపడకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలివేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం ఇప్పటి వరకు అందజేసిన పథకాలను, సంక్షేమ కార్యక్రమాలను గురించి వివరించి బుక్‌లెట్లను అందజేశారు. అలాగే ప్రజల నుంచి ఎదురైన ప్రతి సమస్యను విని, వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టేలా సంబంధిత అధికారులు ఆదేశించారు. ఇందులో ముఖ్యంగా పక్కాగృహాల బిల్లులు రాకపోవడం, వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, కొత్తగా పెళ్లైన వారికి ఇంటి స్థలం, పక్కా గృహాలు కేటాయింపు తదితర సమస్యను ఎమ్మెల్యే దృష్టి తీసుకురాగా స్పందించిన ఆయన వెంటనే సంబంధిత అధికారులకు తెలిపి, వాటిని పరిష్కారించేలా చూస్తామన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సకాలంలో పథకాలు కానీ, సంక్షేమ కార్యక్రమాలు కానీ ఆపకుండా క్రమం తప్పకుండా ఇస్తున్న ఘనత మన ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జగనన్న ప్రభుత్వం గతంలో ఏ ప్రభుత్వం ఆదుకోలేని విధంగా దేశంలో ఎక్కడ లేని తరహాలో రైతులకు అండగా నిలిచి పెట్టుబడులకు రైతు భరోసా, ఆర్బీకేల నుంచి అన్ని సేవలంచడం, మహిళా సాధికారత కోసం పలు పథకాలు, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత మన ప్రభు త్వానికే సాధ్యం అయ్యిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్టు బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రమేష్, నాయకులు రమణారెడ్డి, మునస్వామినాయుడు, ఎం సురేష్, సురేష్‌రెడ్డి, బాబురెడ్డి, బాబు, బాలరాజు, పురుషోత్తం పాల్గొన్నారు.

నేదురుమల్లి పర్యటన విజయవంతం చేయండి

రాపూరు: మండలంలో మంగళ, బుధవారాల్లో జరిగే వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉమామహేశ్వర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం సమకూరేలా టెండర్లు


వేలంపాటలలో కమిషనర్ శ్రీనివాసరావు

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీకి ఆదాయం సమకూరేలా సోమవారం పట్టణంలో రుసుములు వసూళ్లకు టెండర్ వేశామని కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. గతంలో మాదిరిగా కాకుండ ఈ సారి ఏడాది పాటు టెండర్లు నిర్వహించే వాటిని వేలం పాట పాడిన తరువాత మొత్తం నగదు ఒకే సారి చెల్లించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముందస్తుగా వేలం పాటలకు సంబంధించి ఇచ్చిన ప్రకటనల మేరకు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో వేలం పాటలను నిర్వహించారు. కూరగాయల దుకాణాలకు సంబంధించి రోజూ రుసుం వసూలుకు ఏడాదికి రూ.11.80 లక్షలకు నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, తోపుడు బండ్లకు నిడిగింటి చిట్టిబాబు రూ.2.15 లక్షలు, పట్టణంలో లారీల్లో సరుకులు దిగుమతి చేసే వాహనాల వద్ద నుంచి రుసుం వసూలుకు దగ్గొలు సుబ్రమణ్యం రూ.1.31లక్షలకు టెండర్ దక్కించుకున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

రాత్రికి రాత్రే చదును


ఆక్రమిత భూమిని చదును చేసేందుకు రాత్రి వేళ మట్టి తరలిస్తున్న ట్రాక్టర్

దొరవారిసత్రం: నెలబల్లి సమీపంలోని తెలుగు గంగ కాలువ వద్ద రహదారికి చెందిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకుని ఆదివారం రాత్రికి రాత్రే చదును చేశారు. ఇందుకోసం తెలుగు గంగ కాలువ లైనింగ్ కోసం వాడిన మట్టి ట్రాక్టర్లతో తరలించి, ఆక్రమిత భూమిని చదును చేస్తున్నారు. రోడ్డు పక్కనే భూమి ఆక్రమించుకోవడం, అక్రమంగా తెలుగు గంగ కాలువ మట్టి తరలించే పనులు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేరని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై తెలుగుగంగ ఈఈ రాధాకృష్ణామూర్తిని వివరణ కోరగా నెలబల్లి సమీపంలో తెలుగుగంగ కాలువ మట్టిని అక్రమంగా తరలించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే తమ సిబ్బందిని పంపి, పూర్తి స్థాయిలో విచారిస్తామన్నారు. కాలువ లైనింగ్ పనుల మట్టి అక్రమంగా తరలిపోకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతామన్నారు.

మంచి చేసే ప్రభుత్వానికే ప్రజల మద్దతు


రామ్‌కుమార్‌రెడ్డితో నాయకులు, అధికారులు

వాకాడు: మంచి చేసే ప్రభుత్వానికే ప్రజలు మద్దతు తెలపాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కోరారు. సోమవారం ఆయన వాకాడులోని తన నివాసంలో వాకాడు, కోట, చిట్టమూరు మండలాల నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి పథకాలతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు. జగనన్నే మా భవిష్యత్ అనే కార్యక్రమం వాడవాడలా పండుగ వాతావరణంలో జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 40 ఏళ్లుగా కనిపించని అభివృద్ధి నాలుగేళ్ల పాలనలో చేసి చూపించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. మేలు చేసే ప్రభుత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఉనికి పూర్తిగా లేకుండా పోతుందన్నారు. అనంతరం పలువురు అధికారులు రామ్‌కుమార్‌రెడ్డిని కలసి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్‌రెడ్డి, అజిత్ కుమార్‌రెడ్డి, మధురెడ్డి, రామకృష్ణ, కృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, కస్తూర్‌రెడ్డి, శ్రీహరి, నాగూర్‌రెడ్డి, సుధాకర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎస్‌టీపీ నిర్మాణానికి భూమిపూజ


మన్నారుపోలూరులో ఎఫ్ఎస్‌టీపీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నేతలు

సూళ్లూరుపేట: పట్టణంలోని మన్నారుపోలూరులో జగనన్న కాలనీ వద్ద సోమవారం సెప్టిక్ ట్యాంక్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎఫ్ఎస్‌టీపీ) నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి భూమి పూజ చేశారు. జగనన్న కాలనీకి సంబంధించి డ్రైనేజీ వాటర్ శుద్ధి చేసేందుకు ఈ ప్లాంట్ నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో భాగంగా డ్రోన్ ఫ్లయింగ్‌ను కూడా ప్రారంభించారు. ఈ డ్రోన్ కెమెరాలు సాయంతో ఎవరికైనా భూమి విషయంలో ఏదైనా అనుమానాలు, వివాదాలుంటే ఈ భూ సర్వే ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ఈ డ్రోన్ కెమెరాను కూడా మన్నారుపోలూరు జగనన్న కాలనీ వద్ద ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కే రవికుమార్, కమిషనర్ నరేంద్రకుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్లు విజయలక్ష్మి, మునిప్రసాద్, బీ మహేశ్వర్, జీ మునస్వామి, కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకులు ప్రసాద్, నాయకులు గోగుల తిరుపాల్, వెంకటసుబ్బయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి శ్రీమహావిష్ణువు బ్రహ్మోత్సవాలు

సైదాపురం: మండలంలోని వైకుంఠపురంలో ఉన్న మహాలక్ష్మి సమేత శ్రీమహావిష్ణువు ఆలయంలో మంగళవారం నుంచి 18వ తేదీ వరకు శ్రీమహావిష్ణువు వార్షిక సప్తాహ్నక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక ధర్మకర్త వల్లూరు సత్యనారాయణనాయుడు తెలిపారు. మంగళవారం అర్ధరాత్రి అంకురార్పణ, 12వ తేదీన ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి శేషవాహనసేవ, 13వ తేదీ ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి హనుమంతు వాహనం, 14వ తేదీ ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి గరుడవాహనసేవ, సాయంత్రం స్నపన తిరుమంజనం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 15వ తేదీ తిరుచ్చి ఉత్సవం, స్నపన తిరుమంజనం, అనంతరం స్వామి వారి కల్యాణం జరుగుతుందన్నారు అనంతరం రాత్రి స్వామి వారు గజ వాహనంపై ఊరేగుతారని చెప్పారు. 16వ తేదీ సూర్య, చంద్రప్రభ వాహనసేవ, 17 వ తేదీ రథోత్సవం, రాత్రి 7గంటలకు అశ్వవాహన సేవ జరుగుతుందన్నారు. ఈ నెల 18 వ తేదీ స్నపన తిరుమంజనం, చక్రస్నానం, ధ్వజావరోహణం, పుష్పయాగం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు.

సమన్వయంతో పనిచేయాలి


సిబ్బందితో మాట్లాడుతున్న డీఎల్‌డీఓ వాణి

చిల్లకూరు: మండల కేంద్రంలోని 1, 2 సచివాలయాల సిబ్బంది, స్థానికంగా ఉండే వలంటీర్లను సమన్వయంతో పనిచేసి, ప్రజలకు సేవలు అందించాలని డీఎల్‌డీఓ వాణి తెలిపారు. చిల్లకూరులోని 1,2 సచివాలయాలను ఆమె సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను ఆమె పరిశీలించి, సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయం పరిధి గూడూరు మున్సిపాలిటీలో కలిసి ఉన్నందున సిబ్బంది కొరత ఉండడాన్ని గుర్తించి, గూడూరు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సిబ్బంది నియామకానికి ప్రయత్నిస్తామని చెప్పారు. ఆమె మాట్లాడుతూ చిల్లకూరులోని 1,2 సచివాలయాల్లో పని చేసే సిబ్బంది విధి నిర్వహణలో సక్రమంగా లేకపోవడంపై పలు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. స్థానికులకు సిబ్బంది అందుబాటులో ఉండడం లేదన్న ఫిర్యాదులు వస్తున్న క్రమంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆమె వెంట ఈఓపీఆర్‌డీ మాణిక్యం తదితరులు ఉన్నారు.

జామియా మసీదులో ఇఫ్తార్ విందు


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని జామియా మసీదులో సోమవారం రాత్రి ముస్లింలు ఆధ్వర్యంలో ఉపవాస దీక్షలు చేపట్టిన వారికి ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా రాజేష్ ఉపవాసాలు ఉన్న ముస్లింలకు ఎండు ఖర్జూరం, జీడిపప్పు , బాదం తదితర డ్రై ఫ్రూట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొట్లపాటి రాజేష్, హెల్త్ సూపర్ వైజర్ సాయిరామ్ కిషోర్, ముతవల్లి హాజీ రంతుల్లాసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి


మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రమణయ్య

చిట్టమూరు: ప్రజల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపాలని వైస్ ఎంపీపీ బీవీ రమణయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వైస్ ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో అధికారులు ప్రజలకు ఉపయోగపడే పనులు చేయించకుండా ఉపయోగం లేని పనులు చేస్తున్నారని ప్రజా ప్రతినిధులు ఉపాధి హామీ పథకం అధికారిని నిలదీశారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలు ప్రజలకు క్షేత్ర స్థాయిలో అందేలా చూడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులు అందరికీ అందేలా అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు. అలాగే వేసవి కాలం సమీపిస్తుండటంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు చిప్పల వెంకటయ్య, కోఆప్షన్ సభ్యుడు షేక్ మస్తాన్ సాహెబ్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓపీఆర్డీ మనోహర్ గౌడ్, ఏఓ సుచేంద్రప్రసాద్, పశువైద్యాధికారి డాక్టర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఏకాంత సేవ


ఏకాంత సేవలో శ్రీ సీతారాములు

గూడూరు: పట్టణంలోని కోనేటిమిట్టలో ఉన్న సీతారామాంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన సోమవారం సీతారాములకు ఏకాంత సేవ వైభవంగా నిర్వహించారు. సీతారాములవారికి పన్నెండు రకాల నైవేద్యాలు సమర్పించారు. ద్వాదశాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విశేష పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేసి, భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి గూడూరు నారాయణమ్మ ఉభయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాల్లూరు శ్రీనివాసులు, ఈఓ నవీన్ కుమార్, ధర్మకర్తలు యూ పెంచలయ్య, అర్చకులు నారాయణాచార్యులు, సాయి పవనాచార్యులు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.